# ప్రతీ కళాశాలలో యుబిఏ అమలు చేయాలి





## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, నవంబర్ - డిసెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలల్లో ఉన్నతభారత్ అభియాన్ కార్యక్రమాన్ని పూర్తిస్తాయిలో అమలు చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఉన్నత భారత్ అభయాన్ రీజినల్ కోఆర్డినేటింగ్ ఇనిస్టిట్యూట్, ఏయూ ఆధ్వర్యంలో వివిధ జిల్లా స్థాయి అవార్డులను తన కార్యాలయంలో వీసీ ప్రధానం చేశారు. ఉత్తమ కళాశాలగా ఏలూరు సెయింట్ థెరీసా కళాశాల, ఉత్తమ సమన్వయకర్తగా వి.శ్రీనివాస్(ఎంఎస్ఎన్ డిగ్రీ కళాశాల), బెస్ట్‌మోటివేటర్‌గా కె.నరసింహ మూర్తి(బివికె కళాశాల), బెస్ట్ పార్టిసిపెంట్‌గా ఆర్.సాగం(వెల్ఫేర్ కళాశాల), బెస్ట్ ఏక్టివిస్ట్ గా ఎస్.అప్పల నాయుడు(ఎస్.కె డిగ్రీ, పీజీ కళాశాల), బెస్ట్‌ఇనీషియేటర్‌గా జి.చంద్రశేఖర్ (శాంతినికేతన్ డిగ్రీ కళాశాల)లకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమం లో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, అంబేద్కర్ చెయిర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, ఐఏఎస్ఈ ప్రిన్సిపాల్స్ ఆచార్య టి.శోభశ్రీ, యుబిఏ నోడల్ ఆఫీసర్ ఆచార్య జి.నాగరాజ, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హంనాథ్, యుబిఏ సమన్వయకర్త బి.పావని పాల్గొన్నారు.














## లా కాలేజిలో రెండు రోజుల సదస్సు

ఏయూ న్యూస్, నవంబర్ - డిసెంబర్ : ఆంధ్రా యూనివర్సిటీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లా యూనివర్సిటీలో కాంటెంపరరీ కన్సెర్న్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ డవలప్‌మెంట్ డైనమిక్ లీగల్ పెరస్పెక్టివ్స్ అనే అంశంపై రెండు రోజుల సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏయూ రెక్టార్ ఆచార్య ఎస్.సమత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బెంగలూర్ నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీ నుంచి ఆచార్య సాయిరామ్ బట్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. సెమినార్ డైరెక్టర్, అంబేద్కర్ లాకాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మి అధ్యక్షతన ఈ సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్‌లో వాతావరణంలో మార్పులు, బయో డైవర్సిటీ, వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంట్ డవలప్‌మెంట్ అనే అంశంపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ ఎ. రాజేంద్ర ప్రసాద్ ప్రసంగించారు. అదే విధంగా డీఎస్ఎన్ఎల్‌యు పూర్వ వైస్ ఛాన్సలర్ వై. సత్యనారాయణ, గీతం లా స్కూల్ డైరెక్టర్ ఆచార్య అనితా రావు, లా కాలేజి పూర్వ ప్రిన్సిపాల్ డీఎస్ఎన్ సోమయాజులు వంటి ఇండియాలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రముఖులు వర్చువల్ విధానంలో సెమినార్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎ. లక్ష్మీనాథ్, ఆచార్య ఎస్. సూర్య ప్రకాష్, డీఎస్ఎన్ఎల్‌యు వైస్ ఛాన్సలర్ వి. కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. సెమినార్ కొ ఆర్డినేటర్ డాక్టర్ కె. సీతా మాణిక్యం సదస్సు ప్రెజెంట్ చేసిన ప్రతులను వివరించారు. అనంతరం లా కాలేజి మొట్టమొదటి మహిళా ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. సుమిత్ర దంపతులను ఘనంగా సత్కరించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422